క్లుప్తంగా

ముగిసిన చిత్రకళా ప్రదర్శన



చిత్రకళా ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థుల

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని కార్నర్ స్టోన్ ఇంటర్నేషనల్ స్కూల్లో ఈనెల 26నుంచి 30వతేదీ వరకు నిర్వహించిన విద్యార్థుల చిత్ర కళాప్రదర్శన మంగళవారంతో ముగిసింది. 'కలర్ ఉత్సవ్–24'పేరుతో నిర్వహించిన బాలల చిత్ర ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. ఈ ముగింపు ప్రదర్శనలో కెఎస్ఎం డిగ్రీ కళాశాల మాజీ ప్రిన్సిపల్ ప్రభాకర్ పాల్గొని చిత్రకళ ప్రదర్శనను పరిశీలించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అవెజ్‌బాబా, చిత్రకారుడు యినుగుర్తి విజయ్‌కుమార్, పాఠశాల చైర్మన్ జగన్ సింగుపురం, వైస్ చైర్‌పర్సన్ స్వాతిజగన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



ఎకె. మహమ్మద్ అధ్యక్షుడు



ఇట్టమల్ల రమేష్ ప్రధాన కార్యదర్శి

అడవిదేవులపల్లి : మండల కేంద్రంలో పీఆర్‌టీయూ టీఎస్ మండల నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి భిక్షంగౌడ్ ఆధ్వర్యంలో ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎస్‌కె మహమ్మద్, ఇట్టమల్ల రమేష్, గౌరవ అధ్యక్షుడిగా చింతమళ్ల కల్పన, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఇంజమూరి సైదులు, కోశాధికారి మిడతపల్లి పవన్‌కుమార్, మహిళా కార్యదర్శి నేనావత్ విజయలక్ష్మి, కార్యదర్శి కొండోజు కేదారేశ్వరీని ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు వెంకట్రాంనాయక్ వ్యవహరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు మంకెన రామచంద్రారెడ్డి, బత్తిని భాస్కర్, ధర్మానాయక్, జిల్లా మహిళా కోశాధికారి పాతులోతు మౌనిక, బాధం భిక్షపతి, అద్దంకి భిక్షపతి, సునిల్, వెంకటయ్య, వెంకటయ్య, కురువానాయక్, తిరుపతినాయక్ ఉన్నారు.

నూతన గ్రామపంచాయతీ భవనాలు ప్రారంభం



భవనాన్ని ప్రారంభిస్తున్న విజయసింహారెడ్డి

మిర్యాలగూడ : మండలంలోని చింతపల్లి, హట్యాతండాల్లో రూ.20లక్షల చొప్పున మంజూరైన నిధులతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాలను మంగళవారం రాష్ట్ర ఆగ్రోస్ మాజీ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి ఎంపీపీ నూకల సరళహన్మంతరెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం సర్పంచ్‌లను ఆయన సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు లలితసక్రునాయక్, లచ్చిరాంనాయక్, భిక్షంగౌడ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఆశవర్కర్ వెంకటలక్ష్మికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నిడమనూరు : మండలంలోని పార్వతీపురంలో ఆశవర్కర్ వెంకటలక్ష్మి ఆత్మహత్యాయత్నానికి మండల కాంగ్రెస్ నాయకుడు అంకతి సత్యం కారణమని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ మంగళవారం అన్నారు. చేతికి గాయం చేసుకున ఆశవర్కర్ వెంకటలక్ష్మిని ఆయన పరామర్శించి, సంఘటన కారణాలు తెలుసుకున్నారు. ఆయన వెంట సర్పంచ్ వంకా బ్రహ్మన్న, రవి తదితరులున్నారు. అనంతరం మండలంలోని మార్లగడ్డ క్యాంపులో ఇటీవల విద్యుదాఘాతంతో మృతి చెందిన గ్రామ ఉప సర్పంచ్ బొడితి శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ మంగళవారం పరామర్శించారు. మండల కేంద్రంలో పగిల్ల శివ కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ పరామర్శించారు. ఆయన వెంట రమేష్, లక్ష్మణ్, రవి ఉన్నారు.

హాలియా : అనుముల మండలంలోని పంగవానికుంటతండాకు చెందిన డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ) మేగావత్ వెంకటేశ్వర్లు కుమారుడు మేగావత్ చంద్రతేజ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ మంగళవారం గ్రామంలో డీసీపీ వెంకటేశ్వర్లును పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకుడు కేతావత్ భిక్షానాయక్, మార్కెట్ డైరెక్టర్ సురభి రాంబాబు ఉన్నారు.

మహాత్మాగాంధీ అడుగుజాడల్లో నడవాలి



మిర్యాలగూడ : గాంధీజీ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



దేవరకొండ : గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న వాసవీ క్లబ్ సభ్యులు

• ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : ప్రతిఒక్కరూ మహాత్మాగాంధీ అడుగుజాడల్లో నడిచి ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని గాంధీ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో అహింసామార్గంలో ప్రజలందరిని ఏకతాటిపైకి తీసుకొచ్చి భారత దేశానికి స్వాతంత్ర్యం సాధించిన మహనీయుడు అని కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భార్గవ్, ఆగ్రోస్ రాష్ట్ర మాజీ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, రైస్ మిల్లర్స్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, నర్సింహారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వరికుప్పల సైదులు, బెజ్జం సాయి, గౌరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మహాత్మాగాంధీ వర్ధంతి

మిర్యాలగూడ టౌన్ : మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం మహాత్మాగాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఉద్యోగులు, సిబ్బంది రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో తహసీల్దార్ హరిబాబు, నాయబ్ తహసీల్దార్ రఘు, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ కల్పన, ఆర్ఐ శ్యాం, బాణావత్ సత్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్‌లు జానీ షరీఫ్, అఖిల్, సిబ్బంది ఉన్నారు.

దేవరకొండ : పట్టణంలో వాసవీ, వనితా క్లబ్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో మహాత్ముడి విగ్రహానికి క్లబ్ అధ్యక్షుడు పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. మహాత్మాగాంధీ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు తొనుకునూరి విజయ, వనిత, ఆంజనేయులు, పద్మ, శిరీష, సత్యం, లకుమారపు మల్లయ్య, సుకన్య, సంజీవ్, తదితరులున్నారు.

వేములపల్లి : మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాలి కాంతారెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు రావు ఎల్లారెడ్డి, మాజీ సర్పంచ్ నాగవెల్లి మధు, పుట్టల శ్రీనివాస్, కొమ్ము వెంకన్న, పుట్టల సత్తిరెడ్డి, హాజి, గంజి శ్రీనివాస్, రాంరెడ్డి, నారాయణరెడ్డి, జానయ్య, గురవయ్య, వినోద్ పాల్గొన్నారు.

మహాత్ముడి జీవితం ఆదర్శప్రాయం

హాలియా : జాతిపిత మహాత్మాగాంధీ జీవితం ఆదర్శప్రాయమని వాసవీ క్లబ్ రీజియన్ చైర్మన్ కొండూరు శోభన్‌బాబు అన్నారు. హాలియా గ్రేటర్ వాసవీ, వనితా క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన సెంటర్‌లో ఉన్న గాంధీ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. అనంతరం స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా రామాలయం గుడి ఆవరణతో పాటు చుట్టుపక్కల పరిసరాలను శుభ్రం చేసి రోగులకు పాలు బ్రెడ్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్ఈసీ కొత్తమాసు శ్రీనివాసులు, రీజియన్ సెక్రటరీ మారం అనిత, మాజీ డిప్యూటీ గవర్నర్ పాంపాటి శ్రీనివాసులు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు వీరమల్ల కృష్ణయ్య, కిరాణం అసోసియేషన్ అధ్యక్షుడు చిట్టిప్రోలు శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం నాయకులు ఊర వేణు, కుక్కడపు చిన్న మల్లయ్య, జోన్ చైర్మన్ బచ్చు సతీష్, గ్రేటర్ క్లబ్ అధ్యక్షుడు గంధ మహేష్, కార్యదర్శి నేలంటి శ్రీధర్, కోశాధికారి గట్టు వెంకటేశ్వర్లు, వనితా క్లబ్ అధ్యక్షురాలు కుక్కడపు ఝాన్సీలక్ష్మి, కార్యదర్శి వీరమల్ల కళావతి, కోశాధికారి గార్లపాటి ధనమ్మ, క్లబ్ సభ్యులు తదితరులు ఉన్నారు.

చల్మారెడ్డిగూడెం హైస్కూల్‌లో..

మండలంలోని చల్మారెడ్డిగూడెం జెడ్పీ పాఠశాలలో మహాత్మాగాంధీ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం దాసా వెంకన్న గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆకురాతి అమృతయ్య, పల్‌రెడ్డి నిర్మల, మందా సైదులురావు గౌతమ్, తుమ్మకొమ్ము రామకృష్ణ, శ్యామలాదేవి తదితరులు ఉన్నారు.



హాలియాలో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వాసవీ క్లబ్ సభ్యులు



వేములపల్లి : గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



హాలియా : చల్మారెడ్డిగూడెంలో గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

• దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్



చందంపేట : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ : అన్ని వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. పీఏపల్లి మండలం అంగడిపేటకు చెందిన సైదులు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. సైదులుకు కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం ఉండటంతో మంజూరైన రూ.2లక్షల బీమా చెక్కును మంగళవారం దేవరకొండలో ఎమ్మెల్యే మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతుడి కుమార్తె ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం చదువుతుందని తెలుసుకున్న ఎమ్మెల్యే మొదటి సంవత్సరానికి అయ్యే ఖర్చు రూ.50వేలు ఇస్తానని హామీఇచ్చారు. కార్యక్రమంలో కుక్కల గోవర్ధన్‌రెడ్డి, ఎల్లయ్య యాదవ్, బోడియానాయక్, నెర్మటి సతీష్‌రెడ్డి, వంగాల వెంకట్‌రెడ్డి, కుశలయ్య, సత్యనారాయణ, రామయ్య, పాండు, శేఖర్‌రెడ్డి, తదితరులున్నారు.

మండల సమగ్ర అభివృద్ధికి కృషి

చందంపేట : మండల సమగ్రాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ జాలె నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. మండలంలో ఎక్కువగా భూ సమస్యలు, విద్యారంగ సమస్యలు ఉన్నాయన్నారు. మారుమూల ప్రాంతం కావడంతో ఉపాధ్యాయులు ఇక్కడ విధులు నిర్వహించేందుకు సుముఖంగా లేరన్నారు. మండలంపై ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యేను కోరారు. అనంతరం పదవీ కాలం ముగిసిన సర్పంచులను ఎమ్మెల్యే సన్మానించారు. అనంతరం నేరెడుగొమ్ము మండలంలోని బుగ్గతండా, పలుగుతండా గ్రామాలకు నూతన గ్రామపంచాయతీ భవనాలకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పార్వతీ, జెడ్పీటీసీ బుజ్జి, వైస్ ఎంపీపీ జాలె ప్రేమలత, లోకసాని కృష్ణయ్య, జర్పుల బద్యానాయక్, రవీందర్, ఎంపీడీఓ రాములునాయక్, తహసీల్దార్ రాములునాయక్, అధికారులు, సర్పంచులు రంగయ్య, జైపాల్‌రెడ్డి, పాపానాయక్, శంకర్‌రావు, రోజా, మంగమ్మ, అనురాధ, బాలు, ఎంపీటీసీలు మల్లయ్య, కోటి, రజిత, మంజుల, బేబి, కోఆప్షన్ సభ్యులు సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

బాలునాయక్‌కు మంత్రి పదవి కేటాయించాలి

కొండమల్లేపల్లి : స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్‌కు మంత్రి పదవి కేటాయించాలని కాంగ్రెస్ నాయకుడు బోడ అశోక్‌కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో నాయిని ప్రభాకర్‌రెడ్డి, రమావత్ రమేశ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సీఐ, ఎస్ఐకి సన్మానం

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ రూరల్ సీఐగా కట్టికోల వీరబాబు, ఎస్ఐగా గోపతి సతీష్‌వర్మ నూతనంగా బాధ్యతలు చేపట్టడంతో మంగళవారం ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పరంగి రాము ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీఐ వీరబాబు, ఎస్ఐ సతీష్‌వర్మ మాట్లాడారు. యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా మంచి మార్గాన్ని ఎంచుకోవాలన్నారు. అదే విధంగా మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు చెన్నబోయిన నర్సమ్మ, టీయూసీసీ జిల్లా కన్వీనర్ ఎండీ జలీల్, రాజు, ఏఐవైఎల్ జిల్లా నాయకులు ఎంఏ అజీజ్, వినయ్, గిరి, రవికుమార్, సుధాకర్ తదితరులున్నారు.

విద్యను బలోపేతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న డబ్బికార్ మల్లేష్

మిర్యాలగూడ అర్బన్ : ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని సీపీఎం రాష్ట్ర నాయకుడు డబ్బికార్ మల్లేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదానాయక్, నాయకులు జగన్‌నాయక్, సుమన్, ప్రసన్న, వీరన్న, సంపత్, శ్రవణ్ తదితరులున్నారు.

విద్యార్థుల్లో పోటీతత్వం పెరగాలి



బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : విద్యార్థుల్లో పోటీతత్వం పెరగాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో దశరథ మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంస్థ అధ్యక్షుడు ఎస్‌వీపీ.ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో విజేతలకు ఎమ్మెల్యే బహుమతులు అందజేసి మాట్లాడారు. విద్యార్థులు అన్నిరంగాల్లో తమ ప్రతిభను చాటి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అదేవిధంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బెస్ట్ స్కూల్‌గా ఎంపికైన నందిపాడు జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం గణేష్‌కు రూ.10వేల విలువ గల క్రీడాసామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో సురేష్‌కుమార్, బాలునాయక్, రవినాయక్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనలోనే తండాల అభివృద్ధి



సీసీరోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

పెద్దవూర : తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి అభివృద్ధి పథంలో నిలిపిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కోమటికుంటతండా, బాసోనిబావితండాల్లో సీసీ, మట్టిరోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. రూ.5లక్షలతో సీసీరోడ్డు, రూ.5లక్షలతో మట్టి రోడ్డు నిర్మాణ పనులకు సీడీపీ నిధులు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో పెద్దవూర, తిరుమలగిరి ఎంపీపీలు చెన్ను అనురాధసుందర్‌రెడ్డి, ఆంగోతు భగవాన్‌నాయక్, సర్పంచ్‌లు బాణావత్ శంకర్‌నాయక్, నడ్డి లింగయ్య, నాయకులు రమావత్ రవినాయక్, చిరంజీవి, మోతీలాల్, బీఆర్ఎస్‌వీ నాయకుడు రవినాయక్, బికోజీ, ముని, రాంకోటి, హర్యా, లక్ష్మయ్య, ఎల్లయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కుష్ఠు వ్యాధి నిర్మూలనపై అవగాహన సదస్సు



అడవిదేవులపల్లి : పీహెచ్‌సీలో ప్రతిజ్ఞ చేస్తున్న ఎంపీపీ బాలాజీనాయక్

పెద్దవూర : మండలంలోని పెద్దగూడెం జెడ్పీహెచ్ఎస్‌లో మంగళవారం విద్యార్థులకు కుష్ఠువ్యాధి నిర్మూలనపై మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్‌వైజర్ స్లీవమ్మ అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం మారం రవీందర్, ఉపాధ్యాయులు రేపాల అశోక్, గుంటుక రామాంజిరెడ్డి, గౌసొద్దీన్, సుదర్శన్ పాల్గొన్నారు.

త్రిపురారం : మండల వ్యాప్తంగా ఈనెల 30నుంచి ఫిబ్రవరి 13వరకు కుష్ఠు వ్యాధి నిర్మూలనపై అవగాహన సదస్సులు నిర్వహించి, వ్యాధిగ్రస్తులకు ఉచిత చికిత్స అందించనున్నట్లు మండల వైద్యాధికారి శంకర్‌నాయక్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో కుష్ఠు వ్యాధి నిర్మూలనపై ఆశవర్కర్లు, వైద్యసిబ్బందికి నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం వారితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఆశవర్కర్లు, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : ప్రతిఒక్కరూ కుష్ఠు వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలని ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్ అన్నారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుష్ఠు వ్యాధిపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డాక్టర్ ఉపేందర్, వైద్యసిబ్బంది మసూద్, మోహిదీన్, ఎంపీడీఓ మహమ్మద్ షరీఫ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగమణి, షహీద్, అంగన్‌వాడీలు, ఆశవర్కర్లు ఉన్నారు.

పేదల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

• నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి



మాడుగులపల్లి : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి పక్కన ఎమ్మెల్సీ కోటిరెడ్డి

త్రిపురారం : పేద ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. మండలంలోని లచ్చాతండా, నీలాయిగూడెం గ్రామాల్లో ఎన్ఆర్‌జీఎస్ నిధులు రూ.20లక్షలతో చేపట్టిన గ్రామపంచాయతీ నూతన భవనాలను ఆయన ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రంలోని రైతువేదికలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 67మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డితో కలిసి పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి మాట్లాడారు. నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధే తన ధ్యేయమన్నారు. సంక్షేమ పథకాల అమలుపై అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని, నిర్లక్ష్యం చేస్తే సహించేదిలేదన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అనుముల పాండమ్మ, జెడ్పీటీసీ ధనావత్ భారతీ, తహసీల్దార్ గాజుల ప్రమీల, డీటీ సైదులు, ఆర్ఐ సైదులు, స్థానిక సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షుడు ముడిమళ్ల బుచ్చిరెడ్డి, అనుముల శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధనావత్ భాస్కర్‌నాయక్, ధన్‌సింగ్‌నాయక్, పద్మ, వెంకట్‌రెడ్డి, రవికుమార్, నరేష్, జానయ్య, నర్సిరెడ్డి, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పరామర్శ..

మండలంలోని లచ్చతండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త రంగ భార్య జ్యోతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో గ్రామానికి వచ్చి ఎమ్మెల్యే రంగా ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

గ్రామాల అభివృద్ధికి ప్రథమ ప్రాధాన్యం

మాడుగులపల్లి : రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ప్రథమ ప్రాధాన్యం ఇస్తుందని ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. మండలంలోని గార్లకుంటపాలెం గ్రామంలో రూ.20లక్షల నిధులతో నిర్మించిన పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డితో కలిసి మంగళవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం తప్పక అమలు చేస్తుందన్నారు. అనంతరం ఎమ్మెల్సీ కోటిరెడ్డి మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ కొన్నలగొల్ల విజయశ్రీనివాస్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, ఎంపీడీఓ జితేందర్‌రెడ్డి, ఎంపీఓ రవికుమార్, పీఆర్‌ఏఈ నరేష్, సైదిరెడ్డి, యాదయ్య, మోహన్, నరేందర్ పాల్గొన్నారు.

నిధులు కేటాయించాలని వినతిపత్రం అందజేత

మండలంలోని పూసలపహాడ్ గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ కాంగ్రెస్ మండల నాయకులు చేపూరి సత్యనారాయణ, మందడి శ్రీధర్‌రెడ్డి మంగళవారం హాలియాలో ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. పూసలపహాడ్-కుక్కడం బీటీరోడ్డు పూర్తి చేయాలని, ఆవాస గ్రామం లక్ష్మీపురం వరకు డబుల్ లేన్ సీసీరోడ్డు, వాగుపై చెక్‌డ్యాం నిర్మించేందుకు చొరవ తీసుకోవాలని విన్నవించారు.

నూతన కమిటీ ఏర్పాటు చేయాలని వినతి

హాలియా : శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతికి నూతన ఉత్సవ కమిటీని ఏర్పాటు చేసి ఉత్సవాలు జరిగే విధంగా చూడాలని కోరుతూ గిరిజన ప్రజా సమాఖ్య తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ నాగేంద్రనాయక్, జిల్లా అధ్యక్షుడు రమావత్ సర్దార్‌నాయక్ మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.

ఎమ్మెల్యేకు ఘన సన్మానం

నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డిని పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం జిల్లాలోని నాన్ గెజిటెడ్ వెటరినేరియన్స్ అసిస్టెంట్, లైవ్ స్టాక్ అసిస్టెంట్, జూనియర్ వెటర్నరీ సంఘం నేతలు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో నాన్ గెజిటెడ్ వెటర్నరీ ఫోరం అధ్యక్షుడు డి.సైదులు, కార్యదర్శి పి.లోకేష్‌రెడ్డి, సభ్యులు మోయిన్ రామకోటి, రాహుల్, పూర్ణచందర్ తదితరులు ఉన్నారు.



త్రిపురారం : కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ కోటిరెడ్డి

పార్వతీపురంలో ఎమ్మెల్యే పర్యటన

నిడమనూరు : మండలంలోని పార్వతీపురంలో మంగళవారం ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో మురుగు నీరు నిల్వకుండా చూడాలని, ఫాగింగ్ చేయాలని అధికారులకు సూచించారు. మొదటి సారిగా గ్రామానికి వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డిని సన్మానించారు. ఆయన వెంట డిప్యూటీ డీఎంహెచ్ఓ కేశరవి, డీఎంఓ దుర్గయ్య, జెడ్పీటీసీ నందికొండ రామేశ్వరి మట్టారెడ్డి, ఎంపీడీఓ ప్రమోద్‌కుమార్, పీహెచ్‌సీ వైద్యుడు మాధవ్‌కుమార్, సర్పంచ్ వంకా బ్రహ్మన్న, నాయకులు మేరెడ్డి వెంకట్రామహుల్, యడవెల్లి రంగశాయిరెడ్డి, అనుముల మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ చింతల చంద్రారెడ్డి, నాయకులు మేరెడ్డి వెంకట్రామహుల్, పార్టీ మండల అధ్యక్షుడు అంకతి సత్యం, నర్సింగ్ విజయ్‌కుమార్, వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి, రాంబాబు పాల్గొన్నారు.

గ్రామాల్లో సర్పంచ్‌ల వీడ్కోలు సమావేశం

కొండమల్లేపల్లి : సర్పంచుల పదవీ కాలం ముగియనుండడంతో మంగళవారం మండలంలోని చింతకుంట్ల గ్రామ పాలకవర్గం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధిపై చర్చించారు. అనంతరం సర్పంచ్‌ను సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ పంది రుద్రమ్మశ్రీను, ఉప సర్పంచ్ యేకుల సురేష్, వార్డు సభ్యులు, కార్యదర్శి జైందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశా

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : గ్రామాన్ని ఐదేళ్ల కాలంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని సర్పంచ్ పెంకీసు పాపిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని అల్వాల గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో గ్రామ సర్పంచ్ పాపిరెడ్డి మాట్లాడారు. గ్రామపంచాయతీ అభివృద్ధిని గుర్తించిన అధికారులు, ప్రభుత్వం వరుసగా రెండుసార్లు ఉత్తమ గ్రామపంచాయతీగా ఎంపికచేశారని, గత కలెక్టర్లు గ్రామపంచాయతీని దత్తత తీసుకోవడం తాను చేసిన అభివృద్ధికి నిదర్శనమన్నారు. తనకు సహకరించిన అధికారులకు, పాలకవర్గ సభ్యులను, సిబ్బందిని ఆయన ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీఓ పద్మ, పంచాయతీ కార్యదర్శులు జ్యోతి, రామకృష్ణ, ఉపసర్పంచ్ ఒబీనాబేగం, విమలమ్మ, ముత్యాలు, రాజేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌లకు ఘన సన్మానం

నిడమనూరు : మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం సర్పంచ్‌లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌పీఓ ప్రతాప్‌నాయక్ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ బొల్లం జయమ్మ, ఎంఈఓ ప్రమోద్‌కుమార్, బొల్లం రవి, జెడ్పీటీసీ నందికొండ రామేశ్వరి, సర్పంచ్‌లు మేరెడ్డి పుష్పలత, నర్సింగ్ విజయ్, కొండా కృష్ణవేణిశ్రీనివాసరెడ్డి, అర్వ స్వాతిఅశోక్, రవి, బొజ్జ పరిమళ లాజి, సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడు పోలే డేవిడ్, కేవ శంకర్, రమేష్, ఎంపీటీసీలు, కార్యదర్శులు పాల్గొన్నారు.

త్రిపురారం సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డికి సన్మానం

త్రిపురారం : మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో స్థానిక సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డిని పాలకవర్గ సభ్యులు, సిబ్బంది మంగళవారం ఘనంగా సన్మానించారు. ఫిబ్రవరి 1నుంచి సర్పంచ్‌ల పదవీకాలం ముగిసి ప్రత్యేక అధికారుల పాలన రానుండడంతో ఆయనకు శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో కార్యదర్శి కొడిరెక్క రాజేంద్రకుమార్, ఉపసర్పంచ్ పీటీ శ్రీనివాస్, చింతకాయల యాదయ్య, పాలకవర్గ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

అంగన్‌వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం

అడవిదేవులపల్లి : మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం–3లో మంగళవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. అనంతరం గర్భిణులకు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యపరీక్షలు నిర్వహించి ఆరోగ్య లక్ష్మి పథకంలో భాగంగా భోజనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగమణి, డాక్టర్ ఉపేందర్ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పేర్ల లింగయ్య, అంగన్‌వాడీ టీచరు రమాదేవి, శోభ, మాధవి, కిశోర బాలికలు, పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలి

వేములపల్లి : సాగర్ ఎడమకాల్వ ద్వారా నీటిని విడుదల చేసి ఎండుతున్న పంట పొలాలను కాపాడాలని రైతు సంఘం మండల కార్యదర్శి పాల్వాయి రాంరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నీటిని విడుదల చేయాలని కోరుతూ వచ్చే నెల 2న నాగార్జునసాగర్ ఎస్ఈ కార్యాలయం ఎదుట చేపట్టే ధర్నాలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి పాదూరి శశిధర్‌రెడ్డి, సీఐటీయూ జిల్లా నాయకుడు రొండి శ్రీనివాస్, కోడిరెక్క వెంకన్న, పుట్ట సంపత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అమరవీరుల దినోత్సవం

త్రిపురారం : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో అమరవీరుల దినోత్సవాన్ని అధికారులు, సిబ్బంది మంగళవారం నిర్వహించారు. అమరవీరులను స్మరించుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో తాటి శ్రీనివాస్, నాయిని మాధవీలత, కలకొండ శివ, మణికంఠ, మంజుల, స్వప్నరాణి, నవ్య ఉన్నారు.

క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది

మిర్యాలగూడ : క్రీడలతో విద్యార్థుల్లో స్నేహభావం పెంపొందుతుందని ఎక్సైజ్ ఎస్ఐలు డి.రామకృష్ణ, షేక్ పర్వీన్ అన్నారు. మంగళవారం పట్టణంలోని హౌజింగ్‌బోర్డు కాలనీలో గల లిటిల్‌ఫ్లవర్ హైస్కూల్‌లో విద్యార్థులకు క్రీడల పండుగను నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ కె.జయరాజన్, వైస్ ప్రిన్సిపాల్ కె.జీన్సి, ఉపాధ్యాయులు శంకర్‌బాబు, నీలం రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

మిర్యాలగూడ టౌన్ : తెలంగాణలో కులగణన చేపట్టేందుకు సీఎం రేవంత్‌రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ బీసీ మహిళా సంఘం ఆధ్వర్యంలో స్థానిక సాగర్‌రోడ్డులో గల మహాత్మా జ్యోతిరావ్ పూలే విగ్రహం వద్ద సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీసీ మహిళా సంఘం జిల్లా కార్యదర్శి బంటు కవిత మాట్లాడారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు సురేష్‌యాదవ్, చెగొండి మురళీయాదవ్, భిక్షాయాదవ్, ప్రకాశ్‌నాయుడు, జ్వాల వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

పెద్దవూర : మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలతో పాటు చలకుర్తి జెడ్పీహెచ్ఎస్‌లో మంగళవారం పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్ మంగళవారం సంఘం జిల్లా అధ్యక్షుడు మంకెన రామచంద్రారెడ్డి, ఎంఈఓ తరి రాములు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షురాలు లక్ష్మీప్రభ, ప్రధాన కార్యదర్శి కత్తుల సుధాకర్, నాయకులు జార్జ్, శంకర్‌వర్ధన్, రాజశేఖర్, సైదులు, అప్పన్న తదితరులు ఉన్నారు.